

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

గురువారం, 12 జూన్ 2025

8 పేజీలు


### పేదరిక నిర్మూలనే ధ్యేయంగా

## పి-4 పాలసీ అమలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ఇంటికి అభివృద్ధి-ప్రతి జీవితానికి ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమానికి వన్నెతెచ్చే విధంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిలుస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం దుగ్గిరాలలో పి-4 విధానం కింద ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభిల తో కలిసి దెందులూరుకు చెందిన పంది శ్రీను జీవనోపాధికి 100 గొర్రెలనుమంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రం అగ్రస్థానంలో ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన పి-4 విధానం పేదరికంలో ఉన్న ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ దిశగా దెందులూరు నియోజకవర్గంలో స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంది శ్రీను అనే వ్యక్తికి 100 గొర్రెలు అందజేసి వాటినిఒకసంవత్సరంపాటు పెంచుకోవడం ద్వారా వాటి ద్వారా కలిగే సంతానాన్ని అతను ఉంచుకుని ఆతర్వాత తిరిగి ఆ100 గొర్రెలను అందజేస్తే వాటిని మరో కుటుంబానికి అందించి వారి జీవన స్థితిని మెరుగుపరచేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్ ఆలోచన ఆదర్శనీయమని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే

- తరువాయి 2లో..

### కర్షకుల పండుగ

## ఏరువాక పౌర్ణమి

- నాగలితో పొలందున్ని పనులు ప్రారంభించిన మంత్రి పార్ధసారధి
- రూ.3.05 కోట్లతో ఆధునిక పరికరాలు - రూ.3.2 కోట్ల విలువైన డ్రోన్లు





**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చే క్రమంలో జిల్లాలో రూ.3.05 కోట్లతో 875 మంది రైతులకు వ్యవసాయ అధునిక పరికరాలు అందించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు.బుధవారంచాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో నాగలితోపొలం దున్ని ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్ధసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుడమి తల్లిని పూజించి వ్యవసాయ పనులు ప్రారంభించే ఈ శుభదినం ఏడాది పొడవునా అన్నదాతలకు సిరులు పండేలా చేయాలని ఆకాంక్షిస్తూ రైతన్నలందరికీ రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో యాంత్రీకరణ ప్రోత్సహిస్తున్నామన్నారు.రైతులకు అవసరమైన యంత్రపరికరాలు, డ్రోన్లు అందించడం జరుగుతున్నదన్నారు.ఏలూరు జిల్లాలో ఇంతవరకు 40మంది రైతు గ్రూపులకు సంబంధించి రూ.3.2కోట్ల విలువైన డ్రోన్లను అందించగా నూజివీడు నియోజకవర్గంలో4గురు రైతు గ్రూపులకు రూ.32 లక్షల విలువైన డ్రోన్లను అందించామన్నారు.

- తరువాయి 2లో..

### 13న నిర్వహించే స్టూడెంట్ యోగా

## విజయవంతం చేయాలి

- సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో విద్యార్ధులచే యోగా నిర్వహణ

- మిగతా 2 లో..



## అనారోగ్యంతో రిమాండ్ ఖైదీ మృతి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రిమాండ్ ఖైదీ అనారోగ్యంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. గణపవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు నమోదు అయింది.ఈ కేసులో నిందితుడిగా వై సాయి కిషోర్ ను పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. ఏలూరు జిల్లా జైలుకు అతని పోలీసులు తరలించగా బుధవారం అతను అనారోగ్యం పాలయ్యాడు. మొదట ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తర్వాత విజయవాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.




## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దాం

- బడి ఈడు పిల్లలు చదువుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ

**భీమవరం,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా బుధవారం జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.లక్ష్మి,జిల్లా చైల్డ్ వెల్ఫేర్అధికారి ఆర్.రాజేష్, క్రాప్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్,సత్య సుధామ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 12వ తేదీన అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం

- తరువాయి 2లో..

### అమరావతిపై పథకం ప్రకారమే

## వైఎస్ఆర్సిపి కుట్ర

- అమరావతి మహిళల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకే అనుచిత వ్యాఖ్యలు
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీ పుట్టా మహేష్





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ప్రజారాజధాని అమరావతి విషయంలో వైఎస్ఆర్సిపి నేతలు మొదటి నుంచి ఒకపథకం ప్రకారమే కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మండిపడ్డారు. రాజధాని కోసం తమ భూములను త్యాగం చేసిన మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకే జగన్ తన చానల్లో అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఎంపీ మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి రాజధానివిషయంలో నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ విషంకక్కే ప్రయత్నం చేస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ఏలూరు జిల్లా ముదినేపల్లి వి.కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన

- తరువాయి 2లో..

# 13న నిర్వహించే స్టూడెంట్ యోగా విజయవంతం చేయాలి

– సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో విద్యార్థులచే యోగా నిర్వహణ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 13వ తేదీన స్టూడెంట్ థీమ్‌తో సుమారు 8వేల మంది విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లాస్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఈనెల 13వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై విద్య, ఆయుష్, నగరపాలక సంస్థ, రెవిన్యూ, సంబంధిత శాఖలతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 6.30 గంటల నుంచి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించే సర్.సిఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో యోగాసనాల నిర్వహణకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లుపకడ్బందీగా నిర్వహించాలన్నారు.

స్థానిక సర్.సిఆర్.రెడ్డి విద్యాసంస్థల నుంచి ఆశ్రమం వైద్య కళాశాల, ఇతర ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ఎక్కువ మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిటిజన్ రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఇంతవరకు 8,00,193 మంది పేర్లను నమోదు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఇఓ ఎం వెంకట లక్ష్మమ్మ, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పూర్తైన పనులను ప్రారంభించు కోవడం, కొత్తగా మంజూరైన వాటికి శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం, కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో భావనారాయణ స్వామి దేవస్థానం నుంచి వాడపల్లి సత్యనారాయణ చేను వరకు, అక్కడ నుంచి సత్తెమ్మ తల్లి గుడి వరకు, తుమ్మలపల్లి అమ్మిరాజు చేను నుంచి జాతీయ రహదారి 216 కాకినాడ బైపాస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.98 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పనులు పూర్తై ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న వాటిని ప్రారంభించుకోవడం, కొత్తగా మంజూరైన పనులకు శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా సుమారుగా 200 పనులను నేడు గౌరవ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహిస్తున్నమన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గాని సంబంధించి సర్పవరం ఆరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే దాదాపు రెండు కిలో మీటర్ల పొడవైన సీసీ రోడ్లు నిర్మాణం జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ..ఒక సంవత్సరం కాలంగా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా నేడు గర్వంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతున్నామని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గత సంవత్సర కాలంలో సుమారుగా 370 సీసీ రోడ్లు, ఇరిగేషన్ కాలవల పనులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక సహాయం సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మినీ గోకులాలు, పశువులకు నీటి తొట్టెలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రాముఖ్యంగా నేడు శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు ప్రఖ్యాతిగాంచిన భవనారాయణ స్వామి దేవస్థానానికి జాతీయ రహదారి అనుసంధానం చేసే ఉద్దేశంతో నిర్మాణం చేపట్టామన్నారు. భవిష్యత్తులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ రూరల్ మండలం తహసీల్దార్ తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత రహదారులు డ్రైనేజీలే :మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత రహదారులు డ్రైనేజీలే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జూన్ 11 వ తేదీ బుధవారం పెరవలి మండలం ఖండవల్లి గ్రామం నందు రూ. 68.50 లక్షల అంచనా వ్యయంతో ఎంఎన్ఆర్జీఏస్ నిధులతో నిర్మించిన పంచాయతీ రాజ్ రోడ్డు ప్రారంభోత్సవంతో పాటు మరో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు కలిసి పాల్గొని ఖండవల్లి స్థానిక ఎంపీటీసీ వనచర్ల దివ్యతో కలిసి రోడ్డు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో

# ఎమ్మార్వోగా ఛార్జ్ తీసుకున్న గాయత్రి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పూర్తి ఆదనపు బాధ్యతలతో ఎమ్మార్వోగా ఛార్జ్ తీసుకున్న కె.గాయత్రి. గతంలో సూపర్నెంట్గా పనిచేసిన ఈమె.బుధవారం ఉదయం 11 గంటలకు ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగ ఎమ్మార్వో. స్టాఫ్ విఆర్ఓస్.ఆర్ఐ తదితరులు ఆమెకి పుష్ప గుచ్చాలిచ్చి అభినందనలు తెలియజేశారు.



# పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి-4 పాలసీ అమలు

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ గతంలో 500జీవాలు పంది శ్రీను కలిగివుండి కొన్ని కారణాలవల్ల నష్టపోయాడన్నారు. ఈ దృష్ట్యా వారి జీవనానికి దోహదపడేందుకు సంవత్సర కాలంపాటు 100 గొర్రెలను పెంచుకొని తద్వారా ఉత్పత్త్యయ్యే గొర్రెపిల్లలను అతను పెంచుకని, ముందు ఇచ్చిన గొర్రెలను తిరిగి ఇచ్చేఒప్పందాన్ని అమలు చేస్తున్నా మన్నారు. తద్వారా వాటిని తిరిగి ఇతరులకు ఇవ్వాలనే ఆలోచన ఉదన్నారు. ఈ గొర్రెలన్నిటికి ఇన్సూరెన్స్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు.

# కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నూజివీడు నియోజక వర్గంలో సుమారు 150 మంది రైతులకు సుమారు రూ.70లక్షలు విలువైన ఆధునిక యంత్రపరికరాలు అందించామన్నారు. వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేయడంలో భాగంగా ఈనెల 20 వతేదీన రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో కో కో రైతల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దాం

మొదటిపేజీ తరువాయి

జరుగుతుందన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండి చదువుకునే విధంగా కృషి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులైన విద్య, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమం, వైద్య ఆరోగ్య, రెవిన్యూ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో తనిఖీలు నిర్వహించి 2022 నుండి 2025 వరకు 93 మంది బాల కార్మికులను పని ప్రదేశాల నుండి విడుదల చేయించి పాఠశాలలు, కళాశాలలో చేర్పించడం జరిగిందన్నారు. ఆయాదుకాణ,సంస్థల యజమానులపై కనీస వేతన చట్టం అమలు చేసి రూ.2,82,044లు వసూలు చేసి బాలలకు అందించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాల లోపు వయసు గల బాల బాలికలను పనిలో నియమించుకున్న 31మంది దుకాణాలు, సంస్థల యజమానులపై ప్రాసిక్యూషన్ ఫైల్ చేయడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో జిల్లా కార్మిక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై పథకం ప్రకారమే వైఎస్ఆర్సిపి కుట్ర

మొదటిపేజీ తరువాయి

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,టిడిపి ఇన్‌చార్జి వీరమల్లు నరసింహారావు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపీ మహేష్ కుమార్‌కు పుష్పగుచ్ఛాలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వ్యక్తిగత, సామాజికసమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీ మహేష్ కుమార్‌కు అర్జీలు సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన ప్రజలు చెప్పిన సమస్యలను ఎంపీ ఓపికతో ఆలకించారు. ప్రజలు అర్జీల రూపంలో సమర్పించిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే వాటి పరిష్కారానికి సంబంధించిన నివేదిక తమ కార్యాలయంలో అందజేయాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇకపై ప్రతి మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీ తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఇలాంటి సమస్య ఉన్న తమ కార్యాలయంలో సంప్రదించాలని,తానులేని సమయంలో కూడా అర్జీలు కార్యాలయంలో అందజేయాలని ఎంపీ సూచించారు. కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ తనతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, అభివృద్ధిపై చర్చిస్తుంటారని ఎంపీ తెలిపారు.

# ఐద్వా నాయకురాలు తెన్నేటి లక్ష్మి మృతి





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన ఆ గ్రామ పోరాట యోధురాలు. ఐద్వా నాయకురాలు తెన్నేటి లక్ష్మి (73) బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. ఆమెకు భర్త ఇరువురు కుమారులు కుమార్తెలున్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు మంతెన సీతారాం,బి.బలరాం చరవాణిలో సంపతరావును పరామర్శించి లక్ష్మీ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. తెన్నేటి లక్ష్మీ భర్త సంపతరావు ఆనాడు 1977 -80 మధ్యకాలంలో చించినాడలో భూస్వాములకు దళిత పేదలకు మధ్యజరిగిన పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఎన్నో ఆటుపోటులను ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. శత్రుముకల బల్లెపు పోటులకు కూడా ఆయన గురయ్యారు. నరసాపురం మాజీ శాసనసభ్యులు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రుద్రరాజు సత్యనారాయణ రాజు అడుగుజాడల్లో పయనిస్తూ నీతి నిజాయితీలకు మారుపేరుగా సంపత రావు లక్ష్మి దంపతులలు వారి కుమారులు తెన్నేటి శివాజీ, స్టాలిన్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నారు. సిపిఎం నేతలు,ఐద్వానాయకుల అశ్రునయనాలమధ్యలక్ష్మీ అంత్యక్రియలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్, సీనియర్ సిపిఎం నాయకులు కేతా సూర్యరావు, జిల్లా కమిటీ సభ్యులు ముచ్చర్ల త్రిమూర్తులు,మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సీఐటీయు మండల కార్యదర్శి దేవసుధాకర్, కౌరు పెద్దరాజు, బాతిరెడ్డి జార్జి, పొగాకు నారాయణ రావు, పొగాకు పూర్ణ, సరిపల్లి జయప్రభ, తదితరులు పాల్గొన్నారు. సంపతరావు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చించినాడు గ్రామ మాజీ ఉపసర్పంచులు రుద్రరాజు పెదబాబు, రుద్ర సత్యనారాయణ రాజు ( వైజాగ్ రాజ్ ), సిపిఎం నాయకుడు రుద్రరాజు పెద్దిరాజు(చిన్న వర్మ ) గుబ్బల చక్రపాణి, ఉన్నచంట మాజీ ఎమ్మెల్యే దిగు పాటి రాజగోపాల్, యేసు కృపా సువార్త సంఘముల అధ్యక్షులు విప్పర్తి రామారావు, స్థానిక సంఘ కాపరి చొప్పల వీర కుమార్, వీ. కె.దాస్ కలిగితి పౌల్ రాజ్ అరుంధతి పేట సంఘ పెద్దలు తెన్నేటి నాగరాజు, మొమ్మిడివరపు ఇస్రాయేలు, ఆహారోను, గోగినే సత్యనారాయణ,ఎమ్. జయశ్రీ తదితరులున్నారు.

## నేడు,రేపు విద్యార్థుల బస్‌పాస్‌ల కౌంటర్ పనిచేయదు

**పెనుమంత్ర, మేజర్ న్యూస్ :** నరసాపురం డిపో నందు 12.13తేదీలలో గురువారం, శుక్రవారం విద్యార్థిని,విద్యార్థులకు బస్‌పాస్ కౌంటర్ పనిచేయదని డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్న రెడ్డి తెలియజేసారు బస్సు పాసులు ఐడెంటిఫీ డాక్యుమెంట్ ఐడి బస్సుపాస్ టికెట్ కలర్ మారడం వల్ల ఈ రెండు రోజులు పాస్‌లు ఇవ్వడం జరగదు అని అన్నారు. స్టూడెంట్స్ బస్సు పాసులు ఆన్లైన్ చేసుకొని రావలెను. అలా చేసుకొని వచ్చిన యెడల బస్సు పాసుల కౌంటర్ దగ్గర ఎక్కువ సేపు లైన్ లో నిలబడే అవసరం ఉండదు అని అన్నారు ఈ సూచనలు తప్పకుండా పాటించవలె నని స్టూడెంట్స్ అందరూ సహకరించగలరు అని నరసాపురం డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి అన్నారు.

## విద్యార్థులకు నన్నయ యూనివర్సిటీ పరీక్షల స్పెషల్ డ్రైవ్

**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** 2012 నుండి 2019 విద్యా సంవత్సరాల వరకు చదివి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ వెలువడింది. 2012 నుండి 2019 వరకు డిగ్రీ చదివి ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కొరకు డిగ్రీ కాలేజీ ఆఫీసు నందు సంప్రదించాలని, పాత పరీక్షల విధానం ప్రకారం ఇయర్ ఎండ్ , సెమిస్టర్ విధానం, సీబీసీఎస్, పద్ధతులలో ఆయా కోర్సుల ప్రకారం పరీక్ష పత్రాలతో పరీక్షలు నిర్వహిస్తారని, భవిష్యత్తులో ఈ అవకాశం ఉండకపోవచ్చునని, కావున ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిచాంబర్స్ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ వెంకటేశ్వరరావు



**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం మండలం స్థానిక డిఎస్పి వారి కార్యాలయంలో బుధవారం డిఎస్పి వెంకటేశ్వరరావు గారు పత్రికా ప్రకటన లో సైబర్ మోసాలపై హెచ్చరిక జారీ చేశారు సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు మార్కెట్కు వెళ్లినప్పుడు షాపింగ్ గాని వెళ్ళినప్పుడు పార్కింగ్ లో వాహనాలను పార్కింగ్ చేసినప్పుడుబైకు లేదా కారులో ఉంచిన మొబైల్ ఫోన్ మరిచినట్లయితే సైబర్ మోసగాళు దొంగలించి ఫోన్ నుంచి సిమ్ కార్డు తీసి, వాలెట్లోని డెబిట్, క్రెడిట్ కార్డులను దొంగలించి ఖాతాల నుంచి డబ్బు కాజేస్తున్నట్టు తెలిపారు.

ప్రజలు వాహనాల్లో విలువైన వస్తువులు వదిలిపెట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎలాంటి అనుమానాస్పదంగా ఉంటే 1930 నంబరుకు కాల్ చేయాలని సూచించారు.

# వాంద్రంలో మురుగు బోధి ప్రక్షాళన



**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి మండల పరిధిలోని వాంద్రం గ్రామంలో మురుగు బోధి ప్రక్షాళన కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురాం కృష్ణంరాజు ఆదేశాల మేరకు స్థానిక గ్రామ రెవెన్యూ అధికారు లు సిహెచ్ చిన్నారావు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి హద్దులు గుర్తించారు. ఎన్నో ఏళ్ల తరబడి మురుగునీరు పారుదలకు ఆటంకంగా ఉన్న బోధిని రఘురాం కృష్ణంరాజు ఆదేశాల మేరకు తవ్వకం పనులు చేపట్టడంతో రైతులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ. బోధి తవ్వకం పనులు శరవేగంగా చేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం రావటంతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ స్పీకర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. రైతులు కూడా అదే విధంగా స్పందించి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి నవీన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవు కార్తీక్ వీఆర్ఏ గణేష్, సర్వేయర్ హసీనా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శిల ఎన్నిక





**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శిగా కలింగ లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి గా కొలతల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో నూతన కమిటీని మండలంలో వివిధ గ్రామాల నుండి కార్యదర్శులు పార్టీ ప్రతినిధులు సమక్షంలో సభలో నూతన సమితి ఎన్నుకున్నారు. మండలసమితిసభ్యులుగా వంక అప్పారావు, దిద్దే నాగేశ్వరావు, ఉయ్యూరు సత్యనారాయణ,ఎం రాజేష్, కే.లక్ష్మణరావు,తాడిపర్తిగంగ, ముమ్మిడివరపు వెంకటలక్ష్మి, లను ఎన్నుకున్నారు.నూతన కమిటీ భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని లక్ష్మణరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి వారికి అందవలసిన సౌకర్యాలు మరియు హక్కులు సాధించుకునే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ పేదలపక్షానఉంటుందని ఆయన వివరించారు.

## 13న జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం విజయరాయి సెక్షన్ జానంపేట సబ్ స్టేషన్ పరిధిలోఉన్న జానంపేట ,జగన్నాధపురం, సింగవరం, ముత్తనవేడు,గ్రామాలకు మరమ్మతుల నిమిత్తం ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అధిక రక్తపోటు అధిగమించడానికి వైద్యుల సూచనలు అవసరం






**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినట్లు మండల ఆరోగ్యాశాఖధికారి డా. వి. వరలక్ష్మి, క్రాంతి రెడ్డి చెప్పారు. కార్యక్రమం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రక్తపోటు సర్వ సాధారణంగా మారిందని దీనిని అధిగమించడానికి ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలమేరకు మందులు సక్రమంగా వదలని చెప్పారు. అధిక వత్తిడి ఆహార అలవాట్లలో మార్పులవల్ల అధికశాతం ఈ వ్యాధి బారిన పడుతున్నారని వివరించారు. సాధారణ వ్యాధులకు పి. హెచ్. సి అన్నిమందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం కథవపాడులో పైలేరియా వ్యాధిగ్రాస్తులకు అవసరమైన కిట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలి

**: ఎస్ఐ శుభ శేఖర్**



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్ తెలిపారు. బుధవారం మండల పరిధి సింగన్నగూడెం బస్ స్టేజి సెంటర్లో ఎస్సై ద్విచక్ర వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెంట్ లేనివాళ్ళ కు,వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను, తనిఖీచేసి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, లేనియాడాలా జరిమానాలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేసిన మంత్రి పార్థసారథి

- గంట వ్యవధిలో మెరుగైన వైద్యం కోసం రూ.1లక్ష మంజూరు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** అపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలంచాట్రాయి గ్రామానికి చెందిన పి,హారిక కుటుంబానికి రూ,1లక్ష ,ఎల్, ఓ,సి, పత్రాన్నిఅందించిన మంత్రి కొలుసు పార్థసారథి, చాట్రాయి గ్రామానికి చెందిన పి, హారిక కుటుంబ సభ్యులు తాము అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నామని, విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రివర్యులు కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా కేవలం 1 గంటలో బుధవారం మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,1 లక్షల రూపాయల ఎల్, వో,సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్ :** రైతులు భూసార పరీక్షలు చేయించుకొని నాణ్యమైన పంటలు పండించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ అధికారి డాక్టర్. వి దీప్తి తెలిపారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలోభాగంగా మండలంలోని కోయ అంకంపాలెం గ్రామంలో భూసార పరీక్షలు ఆకు పరీక్షల ప్రాముఖ్యతను బుధవారం రైతులకు వివరించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. రైతులకు అరటి, మినుము,పెసర సేంద్రియ వ్యవసాయ విధానాలు సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి ఆమె వివరించారు. రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సేవలను వినియోగించు కోవాలని కోరారు. గ్రామీణ యువతకి నిర్వహించే స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను తెలుసుకొనిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గేదెల పరిశోధనా సంస్థ వెంకటరమన్నగూడెం సీనియర్ శాస్త్రవేత్త డా కె.నాగరాజకుమారి పశు గ్రాస రకాలు గురించి, కోళ్లలో వచ్చే వివిధ వ్యాధులు వాటి నివారణకు సూచనలు తెలియజేసారు. అనంతరం రైతులకి కూరగాయలు సాగుకు సంబందించిన పుస్తకాలు రైతులకు అందచేశారు. ఈ గ్రామ కార్యక్రమం వ్యవసాయ అధికారి ముత్యాలరావు వ్యవసాయ, పశు వైద్య,సహాయ అధికారి భాగ్య, శ్రీను రైతులు పాల్గొన్నారు.

## రూరల్ పంచాయతీ పరిధిలో ఆక్రమణలు తొలగింపు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలో గల బ్రాడీపేట బైపాస్ రోడ్డు నందు పంచాయతీ కార్యదర్శి సి హెచ్. సత్యనారాయణ వి ఆర్ఓ లక్ష్మి మహిళా పోలీసు రాజి,జక్కంపూడి రాంబాబు సిబ్బందితో కలిపి ఆక్రమణలు తొలగించే కార్యక్రమం చేపట్టారు, రోడ్ల విస్తరణ వంద అడుగులు రోడ్డు ఉన్నందున ఆక్రమణ తొలగించాలని అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు సెక్రెటరీ చెప్పారు.

## ఘనంగా శ్రీ శ్రీ దేవలమనుబ్రహ్మ స్వామి జయంతి



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** శ్రీ చౌడేశ్వరిదేవి దేవాంగ సంక్షేమ సంఘం అధ్వర్యంలో 12.వార్డు సాయిబాబా గుడి వెనకాల పడుగుల తోటలో శ్రీశ్రీ దేవల మనుబ్రహ్మ స్వామి జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా మాజీ రాష్ట్ర దేవాంగ వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్ట్ మావూరి చిన సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ గోరు సత్తిబాబు మాట్లాడుతూ దేవాంగ కుల వంశమూల పురుషులైన శ్రీశ్రీశ్రీ దేవలమనుబ్రహ్మ స్వామి వారు జేష్టమాసం పౌర్ణమి రోజున శ్రీశ్రీశ్రీదేవలమహర్షి జయంతి ఆనవాయితీగా దేవాంగులు జరుపుకుంటామని అన్నారు. పరమ శివుని జ్ఞాన నేత్రకాంతిలో జన్మించి జగతికి విలువలు నిచ్చిన మొట్టమొదటి వస్త్రసూత్రధారి దేహమాన రక్షకులు సృష్టికారకుడు బ్రహ్మ దేవునికీ దేవతలకు వలువలను రూపకల్పన చేసి వస్త్రాలు అందించిన దేవలమను బ్రహ్మ స్వామివారుఅనిఅన్నారు .ముందుగా గుజ్జుల సూర్య నారాయణ దంపతులు జ్యోతిప్రజ్వలచేసి పూజా కార్యక్రమం నిర్వహించారు.

ఈకార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరిదేవి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బళ్ల రమేష్, బళ్ల భవానీ ప్రసాద్. దేశెట్టిసత్య నారాయణ,కనకం పెద్దిరాజు ,వేమన మధుసూదన్ రావు,గోరు లింగరాజు, కనకం వరప్రసాద్,ఊట్నూకూరి ప్రసాద్,బూడిద జోగేశ్వరరావు ,బళ్లజగదీష్ తదితరులు పాల్గున్నారు.

## శిథిలావస్థకు చేరిన షాదీఖానా

- ఎంపీకి వినతి పత్రం అందించిన మైనార్టీలు



**కైకలూరు, మేజర్ న్యూస్,** వివాహ శుభ కార్యక్రమాలు నిర్వహించే కలిదిండి లోని షాదీఖానా శిథిలావస్థకు చేరటంతో మైనార్టీలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనితో ముస్లిం మైనారిటీ నాయకులు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్ట్ లంక రత్నారావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ అంద్రా రాజు శ్రీనివాసరావు కలిసి ముస్లిం సోదరులు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షాదీ ఖానా చైర్మన్ ఫారుక్, చిన్న బద్రి, రహీం తుల్లా, హయన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కా బ్రదర్స్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండకు చెందిన దళిత నాయకులు నక్కా శాస్త్రి శర్మలపై సోషల్ మీడియా ఆచంట స్ట్రైక్స్ అనే ఫేస్ బుక్‌లో తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మాలమహానాడు ఉపాధ్యక్షులు గోగి గోపాలకృష్ణ,దాసరి శివ,వచ్చుమాల అంజిబాబు,వర్ధనపు రవి, కుసుమే రాజు అన్నారు మాల సామాజిక వర్గానికి చెందినవారని వారు చేస్తున్న సేవ కార్యక్రమాలు చూసి ఓర్వలేక శాస్త్రి శర్మలపై తప్పుడు ప్రచారం చేయడాన్ని మాల మహానాడు తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వీకర్స్ కాలనీ యర్రా నారాయణస్వామి పాఠశాల లో గల అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ ఆటల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్టేట్ కోఆర్డినేటర్ చిన్న బాబు, జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు శరీర పెరుగుదలకు ఆటలు ఎంతగానో దోహదం చేస్తాయని అంగన్వాడీ కేంద్రంలో పిల్లల విద్యాభ్యాసం అంతా ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం ఉంటుందని దానివలన పిల్లల్లో శారీరక మానసిక ప్రజ్ఞ భావోద్వేగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎంఈఓ పి ఎమ్ కె జ్యోతి హాజరై అంగన్వాడీలో చదువుకున్న పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఉంటారని అంగన్వాడి విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత వారిని ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా జాయిన్ చేయాలని సూచించారు.ఐసిడిఎస్ సిడిపిఓ టి లక్ష్మీ సరస్వతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారంతో పాటు శరీర కండరాల అభివృద్ధికి ఆటపాటలు కూడా ఎంతో దోహదం చేస్తాయని తెలియజేశారు.అంగన్వాడీ విద్యాభ్యాసం పూర్తయిన పిల్లలకి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లలు, తల్లులతో ఆటలాడించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. కె .దుర్గ భవాని, కె విశాలాక్షి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ విజేతలకు మరో 10వేలు ఆదనంగా అందించిన ఎమ్మెల్యే చిర్రి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థులను అభినందించి వారి ఉన్నత చదువుల కొరకు మరో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శాసనసభ్యులు చిర్రిబాలరాజు అందజేశారు. జీలుగుమిల్లి మండలానికి చెందిన విద్యార్థులు 10వ తరగతిలో ప్రతిభను కనబరిచి షైనింగ్ స్టార్ అవార్డు, ప్రభుత్వ ప్రోత్సాహానికి ఎంపికై మంగళవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌చే విద్యార్థులు అవార్డును అందుకున్నారు. ఆఅవార్డులు అందుకున్న విద్యార్థులు బుధవారం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బాలరాజు శుభాకంక్షలు తెలిపి తనవంతుగా సొంత నిధులను ఒక్కో విద్యార్థికి పదివేలు ఆర్థిక సహాయం అందించారు. వారికి ఉన్నత చదువులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఈ సందర్భంగా బాలరాజు ప్రకటించారు. షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థులు జీలుగుమిల్లి హై స్కూల్ కలపర్తి సాయి పవన్ కుమార్,దూదేకుల సమీరా, పావురాల హేమ సాయి లక్ష్మి. కామయ్యపాలెం. జెడ్పీహెచ్ఎస్, మెడియం కార్తీక్,గిరిజన ఆశ్రమ పాఠశాల మదకంవారిగూడెం. దర్భ గూడెం పీటర్స్ అండ్ పౌలు హైస్కూల్ చిట్ల భువన విద్యశ్రీ, విద్యార్థులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కే శ్రీనివాస్ విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యత





**– రూ.12 కోట్లతో ఏలూరులో అభివృద్ధి పనులు**

**– ఎమ్మెల్యే బడేటి,మేయర్ నూర్జహాన్ పెదబాబు**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**కూటమిప్రభుత్వంసంవత్సరకాలం పరిపాలనలో ప్రజా అవసరాలను గుర్తించి,రోడ్ల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి ప్రజా ఆమోదయోగ్య పరిపాలన చేస్తున్నామని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.కూటమి ప్రభుత్వంపాలన నేటితో సంవత్సరంకాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఏలూరు నియోజకవర్గంలో జరిగిన ప్రగతి తెలుపుతూ స్థానిక ఆర్ ఆర్ పేట పార్కు వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించి 6 కోట్ల 17 లక్షల రూపాయల రూపాయలతో 97 పనులకు ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. మరో 6 కోట్ల 24 లక్షల రూపాయలతో 23 పనులకు శంకుస్థాపనలు జరిగాయన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా.రాష్ట్రంలో జరిగిన ప్రగతిని ప్రజలకు తెలియజేస్తున్నామని,శాసనసభ్యులు బడేటిరాధాకృష్ణయ్య నాయకత్వంలో ,మేయర్‌గా మేము,డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు అందరూ కలసికట్టుగా నగర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామ మన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధులు 38 లక్షల రూపాయలతో 19వ డివిజన్ సుందరయ్య కాలనీలో బీ.టీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మేము శంకుస్థాపన చేసామన్నారు.ఈ సంవత్సర కాలంలో ఏలూరు నగరంలో 12 కోట్ల 45 లక్షల రూపాయలు ఖర్చు చేసి 120 రోడ్లు, డ్రైనేజీలు,రోడ్ల మరమ్మతులు,వాటర్ పైప్ లైన్లు లీకేజీలు,అన్న క్యాంటీన్లు అభివృద్ధి చేశామని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ.భాను ప్రతాప్,డిప్యూటీమేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గ భవాని శ్రీనివాస్ ఎంఈ ఈ.సురేంద్రబాబు,డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి,కార్పొరేటర్లు ఎర్రంశెట్టి నాగబాబు,కత్తిరి రామ్మోహన్రావు, సబ్బన శ్రీనివాసరావు, పైడి వెంకట్రావు,పాము శామ్యూల్, ఈదుపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పేరుతో వ్యాపారం

**– పట్టించుకోని విద్యాశాఖ అధికారులు : ఎస్ఎఫ్ఐ నేత లెనిన్ ఆరోపణలు**



పెదపాడు,మేజర్ న్యూస్: విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఏలూరు జిల్లా పెదపాడు మండలం హనుమాన్ జంక్షన్ చైతన్య స్కూల్లో లో పుస్తకాలు అమ్మకాలు జరుగుతున్నాయి, కార్పొరేట్ విద్యా విద్యాసంస్థలను చైతన్య విద్యాసంస్థలను అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొలికపోగు లెనిన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పేరుని అడ్డుపెట్టుకొని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రుల పైన బారం మోపి వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఒక జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో పుస్తకాల పేరుతోనే కోట్ల రూపాయలు దోపిడీ చేస్తూ, అధికంగా ఫీజులుతీసుకుంటూ ఎంతోమంది విద్యార్థులను వేధించిన ఘటనలు ఉన్నాయన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల శక్తులకు , ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తూ కాయడం జరుగుతుందని వారన్నారు.

విద్యాసంస్థల్లో ఎలాంటి వసతులు లేకుండా కూడా అన్నీ మా వద్ద ఉన్నాయి మా పాఠశాలలు గొప్పవని విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేసే విధంగా వ్యవహరిస్తూన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మనోజ్ మహర్షి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# నేడు జెడ్‌పి పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం

**ఇరగవరం మేజర్ న్యూస్** : ఈ నెల 12న మండల కేంద్రమైన ఇరగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం ప్రారంభించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. స్కూల్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధకృష్ణ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంనకు అందరు సర్పంచ్‌లు, ప్రాధేసిక సభ్యులు, మండల, గ్రామస్థాయి అధికారులు, కూటమి నాయకులు,తప్పక హాజరుకావాలని కోరారు.

# పోలీసు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగ నిర్వహణ చేస్తూ అనారోగ్య కారణాల వలన ఆసువులు బాసిన సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రామును అందచేసిన జిల్లా ఎస్పీ భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తు ఏఎస్ఐ 1419 గోకా ప్రసాదరావు 2020 అక్టోబర్ 3వ తేది అనారోగ్య కారణాల వలన చనిపోయినట్లు వారి కుమార్తె కు తండ్రి ప్రసాదరావు కారుణ్య నియామకం ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విభాగంలో విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుంబాలను ప్రోత్సహించడం,ఆదుకోవడం మా ప్రధాన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు,పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏ1వై.ఎస్.వి ప్రసాద్,పోలీస్ ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పత్రికా కార్యాలయాలపై దాడులను ఖండించిన సిపిఎం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరులోని సాక్షి ప్రాంతీయ కార్యాలయం ఫర్నిచర్‌ను తగలబెట్టిన ఘటన దురదృష్టకరమని, పత్రికా కార్యాలయంపై దాడులను తాము పూర్తిగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. రోజు రోజుకీ రాజకీయాలు నీచంగా తయారవుతున్నాయని, వ్యక్తిగతంగా దూషణలకు పాల్పడడం, కార్యాలయాలపై దాడులకు పూనుకోవడం హేయమైన చర్యలని ఆయన అన్నారు. కొన్ని చానల్స్ లో డిబేట్స్ పేరుతో ఇష్టం వచ్చినట్లు కొందరు మాట్లాడే సంస్కృతి దీనిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ఆయా ఛానల్ పైనే ఉందని తెలిపారు. డిబేట్స్‌లో మాట్లాడే వారు కూడా సమన్వయం పాటిస్తూ హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. ఏలూరు ఎన్ ఆర్ పేటలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ను పెట్రోల్ తో తగలబెట్టిన సంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ ఘటన వాస్తవాలు ఏమిటి, కారకులెవరు అనే విషయాలపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని కోరారు.


# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : ఎపిడబ్ల్యూజెఎఫ్ డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల సమస్యలపై,ఎమ్మార్వో కార్యాలయలో వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని జిల్లా అధ్యక్షులు జబీర్ కార్యదర్శి హరీష్ తెలిపారు. బుధవారం ఉదయం పదిగంటల నుంచే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సమస్యలతో కూడిన వినతి పత్రాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు అందించారని అన్నారు. జంగారెడ్డిగూడెంలో రాష్ట్ర కార్యదర్శి శంకర్రావు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా నూజివీడు నియోజకవర్గంలోనాలుగు మండలాల్లో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాలుగు మండలాల్లో వినతి పత్రాలు అందించారు.చింతలపూడి నియోజకవర్గంలో నియోజకవర్గ అధ్యక్షుడు కే చిన్నారావు ఆధ్వర్యంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో అధ్యక్షులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద నినాదాలు చేసి జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, సీనియర్ నాయకులు ఎస్కే బాబ్జి మిల్టన్ సతీష్ మౌనిక సన్నీ ప్రతాప్ శరత్ బాబు,జయరాం ప్రసాద్ సత్యనారాయణ శ్రీనివాసరావు సజ్జి మ్యాచ్ సామేలు,డి.దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు

**– అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి త్రాగునీరు,పన్ను వసూళ్లు, శానిటేషన్, అనుమతులు లేని లేఅవుట్లలో నిర్మాణాలు, తదితర అంశాలపై బుధవారం సంబంధిత శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలువలకు నీరు విడుదల అయినందున మంచినీటి చెరువులలో నీరునింపుకొని సురక్షతమైన త్రాగునీరును ప్రజలకు సరఫరా చేయాలన్నారు. ముందుగా ట్యాంకులు, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే రిపేర్లు పూర్తి చేయాలన్నారు. తాగునీరు కలుషితం అయితే డయేరియా ప్రభలే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఎక్కడైనా సమస్య ఉంటే ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.2025 –26 సంవత్సరానికి ఆన్లైన్ ద్వారా పన్ను వసూళ్లను సత్వరమే ప్రారంభిం చాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం మాత్రమే కాకుండా నిరంతరం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ షెడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి నూటికి నూరు శాతం పనిచేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా అనధికార లేఅవుట్లు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గ్రామ, వార్డు సచివాలయ అధికారి,ఇన్చార్జి డిపిఓ వై.దోసి రెడ్డి, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, డి ఎల్ పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు పౌష్టికాహారం,ఆరోగ్య రక్షణ,మంచి వాతావరణం కల్పించాలి

## సంరక్షణ కేంద్రాలను తరచూ తనిఖీలు చేయాలి : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్పర్సన్ ,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లైసెన్స్ పొందని చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ లకు సంబంధించి తదుపరి కార్యాచారణ సిద్ధం చేసి అక్కడ వసతి పొందుతున్న పిల్లల విషయమై చర్యలు తీసుకోవలసినదిగా కమిటీ సభ్యులను ఆదేశించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీస్ డిపార్టుమెంట్ డి.సి.పి.యు సిబ్బంది కలిసి పనిచేయాలని తెలిపారు. లైసెన్సు పొందిన చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ కూడా బాలలకు సంబంధించి పౌష్టిక ఆహారం,ఆరోగ్యం, రక్షణ మరియు మంచి వాతావరణంకల్పించాలని తెలియజేశారు. డి.సి.పి.యు సిబ్బంది లైసెన్సు పొందిన 12 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లను తరచుగా సందర్శన చేయాలని తెలియజేశారు. వాళ్లకు సరియైన ప్రేమ, ఆప్యాయత కుటుంబం లేకపోతే ఆ బాలలు సమాజంలో సంఘ వ్యతిరేక శక్తులుగా మారతారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో చాలామంది తల్లి తండ్రులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడం వలన వారి పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. జిల్లా చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ లైసెన్స్ కొరకు 19 మంది దరఖాస్తు చేయగా,12 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్‌లకు ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన ఆరు చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్‌లు నిభందనలకు లోబడి లేనందున దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీ లక్ష్మీ,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, బాలల సంక్షేమ సమితి సభ్యులు పి.వెంకటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ యు.అహ్మద్ ఉన్నీసా,జువనల్ జస్టిస్ బోర్డు సభ్యులు డి.పద్మ ,రిజిస్టర్ ఆఫ్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ కె. శ్రీనివాసరావు, డి.సి.పి.యు-ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ పి. మమతాశ్రీ, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ బి.నెహెమ్యా తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్** :మండలంలోని బూట్టాయిగూడెం గ్రామ పంచాయతీ లో జాతీయ రహదారి నుంచి బూట్టాయిగూడెం గ్రామం వరకు గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగింది. త్వరలోఈపనులు ప్రారంభమవుతాయి.రోడ్డు నిర్మాణానికి అడ్డంకుల లేకుండా రోడ్డు సర్వే చేయించి ఆక్రమణలు తొలగింపు విస్తరణ పనులు బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ కేత సుబ్రమణ్యం గ్రామ పార్టీ అధ్యక్షులు కేతగౌరేశ్వరరావు,స్థానికనాయకులు పాల్గొని ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజుకి మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణకి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే పూర్తిగా పాడుఅయిన రోడ్‌నిర్మాణం పనులు ప్రారంభించి నందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు ఏరువాక అసలైన పండుగ

: టిడిపి నేత సాయికృష్ణ



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : రైతులందరికీ ఏరువాక పండుగ అసలైన పండుగని టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ అన్నారు. బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా నాగలి కట్టి భూమాతకు నాగలికి ఎద్దులకు పూజ చేసి వ్యవసాయాన్ని ప్రారంభించారు. ఏరువాక అంటే అదో పెద్ద పండుగలా రైతు ఆనందంతో ప్రారంభిస్తారని ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలని పండించిన ప్రతి పంట అధిక దిగుబడులు రావాలని ప్రజలంతా సమృద్ధిగా ఆ పంటను వినియోగించుకోవాలని ఆకాంక్షతో ఏరువాక పౌర్ణమి రోజు అరకు కట్టి పూజతో వ్యవసాయాన్ని ప్రారంభిస్తారని అన్నారు. దేశంలో ఉన్న ప్రతి రైతు ఏరువాక రోజునే వ్యవసాయం ప్రారంభించి ఏడాదంతా పంటలు పండిస్తారని ఆపంటలు అధిక దిగుబడులు రావాలనిఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏరువాక పండుగ సందర్భంగా రైతులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

# ప్రతి మహిళ మొబైల్‌లో శక్తి యాప్ ఉండాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్** : జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా ఎస్ఐ కాంతి ప్రియ సిబ్బందితో కలిసి వర్కింగ్ విమెన్ హాస్టల్ వద్ద మహిళల భద్రత, సైబర్ క్రైమ్, డ్రగ్స్, ర్యాగింగ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 112 / 7993485111 (శక్తి) అత్యవసర సహాయ నెంబర్ ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు వెంటనే 112 లేదా 7993485111(శక్తి)నెంబర్‌కు కాల్ చేయవచ్చాన్నారు. ఈ నెంబర్ ద్వారా తక్షణ సహాయం అందుబాటులో ఉంటుంది.శక్తి యాప్ ప్రతి మహిళా మొబైల్‌లో ఉండాలి శక్తి యాప్ ను ప్రతి మహిళా తన మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ యాప్ ద్వారా అత్యవసర సమయంలో ఒకే క్లిక్‌తో సహాయం కోరవచ్చు.లోకేషన్ ట్రాకింగ్,ఎస్ఓఎస్ అలర్ట్, పోలీస్ సహాయం తక్షణం.విమెన్ డ్రాప్ ఎట్ హోమ్ మహిళలకు రాత్రి 10 నుండి ఉదయం 5 వరకు విమెన్ డ్రాప్ వాహనం మన జిల్లాలో రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మహిళలకు హోమ్ డ్రాప్ వాహన సేవ అందుబాటులో ఉంది.రాత్రి సమయంలో ఎవరైనా ఒంటరి మహిళలు సురక్షితంగా ఇంటికి చేరేందుకు ఈ వాహనాన్ని వినియోగించుకోవచ్చు.ర్యాగింగ్ నిరోధన చట్టం కళాశాలలో ర్యాగింగ్ పూర్తిగా నిషేధించబడిందన్నారు.ర్యాగింగ్ చేస్తే కఠినమైన శిక్షలు విధించబడతాయి.ఎవరైనా బాధితులు వెంటనే కాలేజ్ అధికారులకు సైబర్ మోసాలు 1930కిఫిర్యాదు చేయండి.సైబర్ మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



# ఈడా చైర్మన్ శివ ప్రసాద్‌ను అభినందించిన ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు నగర అభివృద్ధి సంస్థ (ఈ.యు.డి.ఏ)చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పెద్దిబోయిన శివప్రసాద్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. ఏలూరు ఈ.యు.డి.ఏ కార్యాలయంలో చైర్మన్ శివప్రసాద్ ను ఎంపీ బుధవారం కలిశారు. చైర్మన్ శివ ప్రసాద్ కు ఎంపీ పుష్పగుచ్చాలుఅందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఏలూరు నగర అభివృద్ధి ద్యేయంగా పనిచేసి పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ సూచించారు. నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే విషయంలో తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన శివప్రసాద్‌కు అధిష్టానం చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించి సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు.అనంతరం ఈ.యు.డి.ఏ చైర్మన్ శివప్రసాద్, అధికారులు ఎంపీ పుట్టా మహేష్ కు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

# రహదారులు అభివృద్ధికి చిహ్నాలు

- రూ.2 కోట్లతో జనార్ధనవరం నుంచి తుమ్మగూడెం రోడ్డు అభివృద్ధి పనులు
- ప్రారంభించిన మంత్రి కొలుసు పార్ధసారథి



**చాట్రాయి,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే రహదారులు ఆ ప్రాంత అభివృద్ధికి చిహ్నాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. బుధవారం జనార్ధనవరం గ్రామంలో నాబార్డు నిధులు రూ. 2 కోట్లతో చేపట్టనున్న జనార్ధనవరం-తుమ్మగూడెం రహదారి పునర్నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎక్కడైనా కొత్తగా రోడ్డు నిర్మాణ పనులు జరిగాయా అని ప్రశ్నించారు.ఎప్పుడైనా రోడ్ల అభివృద్ధి పనులు జరిగాయంటే అది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే సాధ్యమన్నారు. ఇప్పటికే ఉపాధి నిధులతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కడైనా రోడ్లు అవసరమైన ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## స్పౌస్ పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమం వాయిదా

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌పథకంలో భాగంగా సప్లిమెంటరీ స్పౌస్ పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమం శాసన సభ్యులు అందరూ సుపరిపాలన - స్వర్ణాంధ్ర కార్యక్రమం కోసం విజయవాడ వెళ్తున్న కారణంగా ఈ నెల 12న గురువారం పంపిణీ చేయవలసిన స్పౌస్ పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం వాయిదా వాయిదా వేయడమైందని,తదుపరి తేదీ సెర్ప్ వారి ఆదేశం ల ప్రకారం తిరిగి తేదీ తెలియచేయబడునని డి ఆర్.డి.ఏ,ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.ఆర్.విజయరాజు ఒక ప్రకటనలో తెలియచేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు సౌర విద్యుత్

**- వ్యవసాయ కార్యాలయాలు,మార్కెట్ కమిటీలు,రైతు బజార్లకు సౌకర్యం**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన 50కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్‌ను బుధవారం మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. సోలార్ విద్యుత్‌ను ఏర్పాటుచేసుకుని వారిలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి ఉచితంగాను, వెనుకబడిన తరగతుల వారికి అదనపు సబ్సిడీ అందిస్తున్నదన్నారు. ప్రతీ శాసనసభ్యులు తన పరిధిలో 10వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించేలా లక్ష్యాన్ని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, అనుబంధశాఖల కార్యాలయాలు,మార్కెట్ కమిటీలు, రైతుబజార్లకు దశలవారీగా సోలార్ పానెల్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఏలూరు మార్కెట్ యార్డ్‌లో 35లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కారణంగా ప్రతీ నెలా 60రూపాయల వరకు విద్యుత్ ఆదా కలుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు,నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్. పెదబాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు ప్రభృతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**- ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఆర్‌డివో,తహసీల్దార్ ఆఫీస్‌ల వద్ద నిరసన**




**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జర్నలిస్టులసమస్యలపై రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగాజంగారెడ్డిగూడెం, ఆర్‌డివో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టులు ఎదుర్కొంటున్నసమస్యలపై నిరసనవ్యక్తం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.మాఈ డిమాండ్స్‌ను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పెన్షన్ సౌకర్యం మన రాష్ట్రంలో కూడా కల్పించాలి. అక్రిటిడేషన్ కమిటీలో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీడిజె ఏ లకు స్థానం కల్పించాలి. జర్నలిస్టులపై జరిగే దాడులనుఅరికట్టేందుకు వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీలలో ఫెడరేషన్‌కు సభ్యత్వం కల్పించాలి.మీడియా అకాడమీని బలోపేతం చేసి నిధులు మంజూరు చేయాలి. జర్నలిస్టులకు సమాచార శాఖ ఆధ్వర్యంలోగతంలో మాదిరిగా అవార్డులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలోసంఘం రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర్రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్‌కె.బాలశౌరి,జంగారెడ్డిగూడెండివిజన్ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు,కార్యదర్శి పిఎన్‌వి రామారావు,ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు కే.రవికిరణ్,జిల్లాజాయింట్ సెక్రెటరీకలపాల శ్రీనివాసరావు, సంఘ సభ్యులు సిహెచ్ కుమారస్వామి,గరువు బాబురావు, నక్కా శ్రీనివాసరావు,నూజివీడు కిషోర్ బాబు, ఉప్పల కృష్ణ, ఎల్ వెంకట్,అద్దేటి వెంకటేశ్వరరావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలను అవమానించటం సంస్కారం కాదు

**- ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్,**
**ఎమ్మెల్యే నాయకర్,రామరాజు**

**నరసాపురం,మేజర్‌న్యూస్:** అమరావతి మహిళలను అవమానించడంతో పాటు, అమరావతి వేశ్యల రాజధానిగా అవుతుందని సాక్షి మీడియా ద్వారా ప్రచారం చేయటాన్ని ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఖండించారు. బుధవారం మహిళలకు మద్దతుగా పార్టీలకతీతంగా జరిగిన ర్యాలీలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతి మహిళలనే కాకుండా రాష్ట్రంలో ఉన్న మహిళ లందరిని అవమానించే విధంగా ప్రచారం జరిగిందని,ఆ మీడియా ప్రతినిధులను అరెస్టు చేయటంతో పాటు క్రిమినల్ కేసులు పెట్టాలని సాక్షి మీడియాను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి డిబేట్ లు పెట్టడం వల్ల జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. పట్టణంలోని శివాలయం సెంటర్ దగ్గర నుండి బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ సెంటర్ వరకు పార్టీలకు అతీతంగా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు,రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమైక్య ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు,రాష్ట్ర అగ్నికుల




క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, తెలుగుదేశం పార్టీపట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి శంకు భాస్కర్ నాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా శిరిగినీడి రాజ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మా, తిరుమాని శశిదేవి, పెమ్మాడి శశిదేవి,బొర్రా చిన్నాయమ్మ, నేదునూరి సావేత్రి, బస్వాని నాగమణి, చెల్లబోయిన కనకదుర్గా, షేక్ యూనిస్ బేగం, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం

**- మార్టేరు హై స్కూల్ వంటగది,**
**పరిసరాల అపరి శుభ్రతపై జె.సి.అసహనం**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పాఠశాలల్లో, హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో వండిన నాణ్యమైన భోజనంఅందించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మార్టేరు ఎస్.వి.జి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వం అందించే మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పాత బియ్యం బస్తాలు, కొత్తగా వచ్చిన సన్న బియ్యం బస్తాలు విడిగా ఎత్తు అయిన ప్రదేశంలో నేల, గోడ తగలని చోట ఉంచాలని ఉపాధ్యాయులకు, వంట సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం బడిపిల్లలకు,హాస్టల్ విద్యార్థు లకు పోషకాలు అందే విధంగా భోజనం మెనూ పెట్టిందని, ఆ ప్రకారం వారికి అందే విధంగా రెవిన్యూ, విద్యా శాఖ చూడాలని కోరారు.కొత్తగా సప్లై అయిన సన్నబియ్యం బస్తాలు క్యూ ఆర్‌కోడ్‌లు జె.సి. స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.హై స్కూల్‌లోని వంట గది,దాని పరిసరాల అపరి శు భ్రత పట్ల జె.సి. అసహనం వ్యక్తం చేశారు.పాఠశాల రీ ఓపెన్‌కు ముందే శుభ్రం చేయకుండా వదిలి వేయడం మంచిది కాదని అన్నారు. వెంటనే శుభ్రం చేయమని పాఠశాల సిబ్బందికి, విద్యాశాఖఅధికారులను ఆదేశించారు.ఈఆకస్మికతనిఖీలోజెసి వెంటమండలతహసీల్దార్ వై.రవికుమార్,ఏంఈఓ-2ఉంగరాల నాగేశ్వరరావు,రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు



**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** పాలకోడేరు గ్రామంలో కొత్తపేట, మంగయ్య చెరువుగట్టు వద్దనూతనంగా నిర్మించిన రెండు సీసీ రోడ్లను ఉండి శాసన సభ్యులు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు బుధవారంప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూరాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో చేయనటువంటి విధంగా తన ఉండి నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి పరంగా ముందుకు తీసుకు వెళ్తున్నానని అన్నారు. తన నియోజకవర్గంలోని ప్రజలందరూ వ్యక్తిగత సమస్యలు కాకుండా ప్రజలకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి మారుపేరుగా తన నియోజకవర్గాన్ని నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉండి జనసేన పార్టీ కన్వీనర్ జుత్తిగ నాగరాజు, డెల్టా నీటి సంఘం అధ్యక్షులు కునాధ రాజు మురళి కృష్ణంరాజు, కొత్తపల్లి నాగరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఎంపీడీవో వి. రెడ్డయ్య, మండల తహసిల్దార్ ఎన్. భారతి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ,ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బి.ప్రియాంక



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బిప్రియాంక ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తాడంకి జడ్పీ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఈమె పదోన్నతిపై ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఎంనాగేశ్వరరావు మచిలీపట్నం కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు.